తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
04 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 60
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణలో పులవురు ఐఎఎస్‌ల బదిలీ

### ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

హైదరాబాద్,
తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. -మిగతా 2 లో



## సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ

తరంగాలు-హైదరాబాద్,
సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్ల లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక -మిగతా 2 లో



## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

-ఆహారం, నీరు దొరక్క అవస్థలు
-సాయం కోసం కేంద్రమంత్రి బండికి వినతి

న్యూఢిల్లీ,
ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం -మిగతా 2 లో

# అమెరికా పర్యటనకు సీఎం రేవంత్



- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు
- ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు

తరంగాలు-హైదరాబాద్,
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం అయ్యారు . శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న -మిగతా 2 లో

## దళితబంధు దారి మళ్లితే చర్యలు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక




ఖమ్మం, దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..-మిగతా 2 లో




## దేశంలో పెరుగుతున్న డెంగ్యూ కేసులు

న్యూఢిల్లీ :
దేశంలో విపరీతంగా పెరుగుతున్న డెంగీ కేసులు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలంటూ దేశంలోని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ముఖ్యంగా, కర్నాటక, కేరళ, తమిళనాడులో డెంగీ కేసులు భారీగా పెరుగుతున్నందున కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి అంతర్-మంత్రిత్వ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. డెంగీ వ్యాప్తిని నిరోధించటానికి రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్న తొమ్మిది రాష్ట్రాలు, 18 మునిసిపాలిటీలతో సమావేశం జరిగింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే భారత్‌లో డెంగీ కేసులు ఈ సంవత్సరం 50 శాతం పెరిగాయి. ఢిల్లీ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణలతో సహా తొమ్మిది అధిక ప్రభావిత రాష్ట్రాల్లో డెంగీ పరిస్థితి, సంసిద్ధత స్థితిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానిక -మిగతా 2 లో

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
- రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన



తరంగాలు-జయశంకర్ భూపాలపల్లి,
పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి -మిగతా 2 లో



## ఆహార ధాన్యాల సమృద్ధి దేశంగా భారత్

### సిఎఇ ప్రారంభోత్సవంలో మోడీ

తరంగాలు-న్యూఢిల్లీ
భారత్ ఆహార ధాన్యాల సమృద్ధి దేశంగా మారిందని, ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు పరిష్కారాలను అందించేందుకు కృషి చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ఆహార ధాన్యాలు, పళ్ళు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు ఉత్పత్తుల్లో భారత్ రెండో స్థానంలో వుందన్నారు. -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ

**-ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ**
**-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.**
**-పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు.**
**-పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్.**



తరంగాలు -మహబూబాబాద్

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మహబూబాబాద్ ,రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు .నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు,వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎస్సీ ల వర్గీకరణతో మాదిగల అభివృద్ధి

**-బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు ఇవ్వడం పట్ల దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ హర్షం వ్యక్తం చేశారు శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం జరుగుతుంది ఈ సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులైనారు గత ప్రభుత్వాలు ఏమీ పట్టించుకో పోగా ఎన్డీఏ గవర్నమెంట్ గౌరవనీయులు నరేంద్ర మోడీ మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని గ్రహించి స్వయంగా మోడీ చొరవతో దీనికి పరిష్కారం మార్గం లభించింది ఏబిసిడి వర్గీకరణతో మాదిగల అభివృద్ధికి ఎంతో దోహదం పడుతుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది

## అంగన్వాడీ కేంద్రంలో వ్యాక్సినేషన్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ టీకాలు వేశారు . ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం మమత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లులను కోరారు . తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం అని అన్నారు . పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సాంబులమ్మ , ఆశా కార్యకర్త రజిత , అంగన్వాడి టీచర్ , ఆయా , చిన్న పిల్లలు , గర్భిణీ స్త్రీలు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు .

## అనారోగ్యంతో మృతిచెందిన సంజీవ్ చిత్ర పటానికి ఘన నివాళులు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో అనారోగ్యంతో మృతి చెందిన టెక్నికల్ అసిస్టెంట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీ.శే. సిహెచ్ సంజీవ్ కుమార్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించిన ఆత్మకూరు(ఎం) మండల ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ బోడిగె రమేష్,టీఏ నిర్మల, సీఓలు బత్తిని శ్రావణ్ కుమార్ గౌడ్, ఎస్కే మజీద్, తిమ్మాపురం ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, ఆఫీసు సభార్డినేట్ మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల కొరకై నిరసన ఆర్డిఓ కి వినతి పత్రం

**-పోలగాని వెంకటేష్ గౌడ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో ఆఫీసులో నిరసన తెలియజేసి రెఫరెండేషన్ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో వేములపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పల్ల వెంకటయ్య మిర్యాలగూడ మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నక్క నగేష్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు తక్షణమే కులగణన చేసి వారు ప్రకటించినట్లు 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో పెంచాలని, కోరుచున్నాము కేంద్ర ప్రభుత్వం కుల గణన అంశాన్ని హేళన చేసే విధంగా కులాలు లేని వారే కుల గణన అంశాన్ని కోరుతున్నారనే వ్యాఖ్యలను నిరసించాలని ఈనెల 3 తేదీ నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం టైగర్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలోఅన్ని జిల్లాల కేంద్రాల్లో నిరసనకై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు జరిగే నిరసన కార్యక్రమాలలో ఇవి ప్రధాన డిమాండ్లు. 1. తక్షణమే కుల గణన షెడ్యూలు ప్రకటించాలి. 2. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. 3. దీనిపై బిజెపి రాష్ట్ర పార్టీ తమ వైఖరి తెలియజేయాలి. ఇందుకే పెంచిన బీసీ రిజర్వేషన్లు (42%) అన్ని రంగాలలో అమలకై షెడ్యూలు 9లో పెట్టి పార్లమెంటులో ఆమోదింప చెయ్యాలి. నామినేటెడ్ పోస్టులలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు అవకాశం కల్పించాలి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీని బీసీలకు కేటాయించాలని కోరుచున్నాము కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు జెలా వెంకటేశ్వర్లు సైదులు రామకృష్ణ విష్ణు శ్రీను రాములు నాగయ్య వీరమల్ల సైదులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్

**-బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెల్ల మణికుమార్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగ ఖాళీల గూర్చి లేకపోవడం గమనార్హం, కేవలం ఆ క్యాలెండర్ ఏ పరీక్ష ఎప్పుడు పెడుతామో,అర్హత అనేది తప్ప మరేమీ లేదని అన్నారు. వాటితో నిరుద్యోగులకు వోరోగేది ఎంటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యావత్ తెలంగాణ నిరుద్యోగులను వారి అధికార దాహం కోసం వాడుకొని నేడు కుర్చీలో కూర్చున్న తరువాత వారి సమస్యలు అసలు వారిని పట్టించుకొనే పరిస్థితుల్లో వారు లేరని వాపోయారు. రానున్న రోజుల్లో అదే నిరుద్యోగులు ప్రతి ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు అని బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ అన్నారు.

## గోగువారిగూడెం అంగన్వాడీ సెంటర్ 2 లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


**-మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం**
**అంగన్వాడీ టీచర్ ఝాన్సీరాణి**




తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మండలం చిల్లాపురం సెక్టర్ పరిధిలోని గోగువారి గూడెం అంగన్వాడి సెంటర్ టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అమ్మ పాలను శిశువుకుఅందించేందుకు ఆధునిక సమాజంలో మహిళలు కొంత వెనుకడుగు వేస్తున్నారుఫలితంగా ఇటు తల్లులు వాటి పిల్లలు వివిధ రుగ్మతల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. శిశువుకు మాంసకృతులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయి. మొదటి ఆరు నెలల తల్లిపాలే బిడ్డకు అమృత ఆహారం శిశువులో వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి క్యారెట్ పాలకూర గుడ్డు వంటివి పాలు పడేందుకు దోహదపడుతున్నాయని అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ శకుంతల, గర్భిణీలు బాలింతలు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మికంగా గ్రామాలను సందర్శిస్తున్న ఎంపిడిఓ రాములు నాయక్





తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు రాయిపల్లి, సర్వపల్లి గ్రామాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంపిడిఓ రాములు నాయక్. పచ్చదనం పరిశుభ్రత పై ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఎంపిడిఓ రాములు నాయక్. వర్కు ఐడి వారిగా మొక్కలకు గుంతలు తీసి మొక్కలు నాటాలని నాటిన మొక్కలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. నాటిన మొక్కలు ఏదికూడ చనిపోకుండా కాపాడాలని అన్నారు. రాయిపల్లి సర్వపల్లి గ్రామాల్లోనీ నర్సరీలను, మొక్కలు నాటిన కమ్యూనిటీ ప్రాంతాలలోని మొక్కలను పరిశీలించారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. వీరివెంటా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# పల్లెర్ల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి

## ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాల విడుదల



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆగస్టు 10 , 11 న జరిగే ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో కరపత్రాల విడుదల. శనివారం రోజున ఆత్మకూరు(ఎం)మండలంలో ఆవాజ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని అవాజ్ నాయకులు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, ఎస్కే లతీఫ్ మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ (దివ్య) లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులు లౌకిక వాద ప్రజాతంత్ర శక్తులు ఈ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సమాజం ఐక్యంగా నిలపడం కొరకు దేశ ఐక్యతను చాటే విధంగా ఉంటాయని శిక్షణ తరగతుల మొదటి రోజున ముస్లిం స్వాతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు ప్రజాతంత్ర వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ అజీమోద్దీన్, ఎండీ మోలిసాహబ్, ఎండీ జమాల్, ఎండీ రంజాన్,ఎండీ హోరున్ , వృత్తి సంఘం మండలం కన్వర్ వేముల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత, బిడారి మైసమ్మ ఆలయాల వద్ద రేకుల షెడ్డు నిర్మాణం

**-దాత మున్సిపల్ చైర్మన్ సుధాహేమందర్ గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని గుండ్లపల్లి శ్రీ దుర్గామాత దేవాలయ నిర్మాణము చేయునప్పుడు ఇచ్చిన మాట ప్రకారంగా శ్రీ దుర్గా అమ్మవారికి మరియు శ్రీ బిడారి మైసమ్మ తల్లికి రేకుల షెడ్డు వేయించిన యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్. ఈకార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మరియు కుల పెద్దలు ముక్కెర్ల మల్లేష్ యాదవ్,దికొండ జోగేశా, గంధమల్ల ఉపేందర్ గౌడ్,పెరబోయిన పెంటయ్య యాదవ్, కీసరి బాలరాజ్ గౌడ్, కమలికర్ జహంగీర్, సుదుగు వేణుగోపాల్ రెడ్డి,గుండ్లపల్లి లింగం గౌడ్,సూదగాని వెంకటేష్ గౌడ్,గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, గడ్డమీది మాధవులు గౌడ్, పేలిమేల్లి వెంకటేష్ గౌడ్,మచ్చ నరసింహ గౌడ్,ఆలేటి యాదగిరి,గృదపాక చంద్రయ్య, కొన్నె ముత్యాలు,సుర్వపంగా ఐలయ్య,ఆలేటి కృష్ణ,ఆరే కనకరాజు గౌడ్,ఆరే శ్రీకాంత్ గౌడ్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గం లోని పలు సమస్యలను పరిష్కరించాలని

**-ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న కు వినతి పత్రం ఇచ్చిన: టీం సభ్యులు**



**తరంగాలు/తొర్రూర్** పాలకుర్తి: ఎమ్మెల్సీగా గెలుపొందిన తర్వాత తీన్మార్ మల్లన్న మొట్టమొదటి సారిగా పాలకుర్తి కి రావడం వారిని సన్మానించి పాలకుర్తి నియోజకవర్గం లోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు వినతి పత్రం అందజేయడం జరిగినది. పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని మరియు 100 పడకల ఆసుపత్రి వాటి గురించి శాసనమండలిలో ప్రస్తావించలని కోరడం జరిగినది. అంతేకాకుండా పాలకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను ప్రభుత్వ దావాఖానాల సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఏ విధంగా ఇబ్బంది కలవకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా కో కన్వీనర్ .కసోజు బ్రహ్మచారి, నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న , రిపోర్టర్ వేర్పుల మహేష్ ,చెడు పాకసందీప్ కొమ్ము నరేష్,దురుసోజు వీరాంజనేయులు తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

**-ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు త్యాగ ధనులైన ఉద్యమకారులకు అంకితం**

**-ఎమ్మార్పీఎస్ ఏంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో శుక్రవారం సాయంకాలం ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత సాధనే జీవిత లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్మించి సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా ఉద్యమాన్ని నడిపిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పల్లెర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల రాజ్యాంగ ఫలాలు ఎస్సీల లోని 59 ఉప కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారంగా ఎ బి సి డి ల వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలుగు నేల మీద నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో మొదలైన ఈ మాదిగ దండోరా ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి గత మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం సాగిస్తే చివరికి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇవ్వటం హర్షనీయమని తెలిపారు .ఎస్సీ వర్గీకరణ సాధనకై గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో విరోచిత పోరాటాలు,ధర్నాలు రాస్తారోకోలు,నిరాహార దీక్షలు పాదయాత్రలు,సైకిల్ యాత్రలు, బహిరంగ సభలు, అనేక మిలిటెంట్ పోరాటాలు చేసి పోలీసుల చేతిలో లాఠీచార్జీలకు గురై జైలు జీవితాలు గడిపి నిద్రలేని రాత్రులతో కోర్టు కేసులతో అనేకమంది త్యాగాలు చేశారని, ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని ఎంతో మంది తమ విలువైన జీవిత సమయాన్ని త్యాగం చేశారని తెలిపారు. వారందరి త్యాగంతోనే మూడు దశాబ్దాల ఉద్యమం నిరంతరం కొనసాగిందని తెలిపారు. అంతిమంగా ధర్మం న్యాయం గెలిచిందని. ఈ విజయాన్ని ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు త్యాగధనులైన ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు ముందు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ కార్యదర్శితో కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారని అందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం అసెంబ్లీ సమావేశంలోని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అందుకు తమ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లలో కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారతదేశంలోని మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎస్సీ వర్గీకరణకు ఇన్నేళ్ల పోరాటానికి మద్దతు పలికిన అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు వర్గీకరణ అమలుకు తమ వంతు సామాజిక బాధ్యతగా అన్ని విధాలు అండదండలు అందజేసిన సబ్బండ వర్గాల ప్రజలకు, వర్గీకరణకు కృషి చేసిన మాదిగ మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపల్లెర్ల అఖిలపక్ష మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు సామ నల్లా రెడ్డి,ఏదుళ్ల మల్లా రెడ్డి,సామ నరేందర్ రెడ్డి, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, మేడి రామ లక్ష్మయ్య, జన్నపాల శేఖర్, వస్తుపల జంగులు మాదిగ, కొమ్ము మత్స్యగిరి మాదిగ, కొమ్ము రాజు మాదిగ, జర్నలిస్ట్ సంఘం నాయకులు మేడి స్వామి మౌర్య,వస్తుపుల సోమయ్య మాదిగ,లోడి ఆనంద్, లోడి లింగ స్వామి, లోడి చంద్ర శేఖర్, పొడుగు వెంకటేశం, లోడి భద్రి, ఎండీ రహీం, కొమ్ము సంతోష్ మాదిగ, కొమ్ము సంపత్ మాదిగ, కొమ్ము ముత్తయ్య మాదిగ, మేడి చరణ్ మాదిగ, ఎడ్ల మధు మాదిగ, ఎడ్ల శివ మాదిగ, మేడి దిలీప్ మాదిగ, మేడి నగేష్ మాదిగ, వస్తుపుల అంజయ్య మాదిగ, మేడి మల్లయ్య మాదిగ, ఎడ్ల సాయిబాబా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ గ్రామంలో కామ్రేడ్ ఎరుకల జానమ్మ మృతి

**-మృతదేహానికి ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో కామ్రేడ్ ఎరుకల జానమ్మ వయసు 80 శుక్రవారం రోజు రాత్రి 10 గంటలకు పరమపదించినారు. వారి దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని తెలియజేసిన సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాతు జానమ్మ భర్త ఏర్కల( పెదగాని ) సత్తయ్య అప్పట్లో కూరెళ్ళ సిపిఐ పార్టీకి పెద్ద మనిషిగా వ్యవహరించేవారు. కూరెళ్ళ చుట్టుపట్టు గ్రామాలకు సిపిఐ నాయకులు వచ్చినప్పుడు వీరి ఇంటి వద్దనే సభలు సమావేశాలు నిర్వహించేవారు . వచ్చిన నాయకులకు జానమ్మ ఇంటిలోనే భోజన కార్యక్రమాలు చూసుకునే వారన్నారు. వీరితోపాటు సిపిఐ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు బత్తిని యాదగిరి, సిపిఐ మోత్కూర్ మండల కార్యదర్శి అన్నేప్ వెంకట్,సిపిఐ ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, మోత్కూర్ టౌన్ సెక్రటరీ పులకర మల్లేష్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు యాదగిరి, కూరెళ్ల సిపిఐ శాఖ కార్యదర్శి మారుపాక మల్లేష్ పసునూరి నారాయణ, భాష బోయిన చంద్రయ్య, బత్తిని లింగయ్య, అబ్బోజు చంద్రయ్య, నార్కట్పల్లి ఉప్పలయ్య,గౌడ సంఘం అధ్యక్షులు సుదగాని మల్లేష్, ఎరుకల సోమయ్య, ఎరుకల స్వామి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు ఉన్నారు.

## జనవికాససేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**తరంగాలు -నర్సింహులపేట** నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం గ్రామంలో జానవికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషల్టి హాస్పటల్ వారి సహకారంతో ఉచిత ఆరోగ్యశభిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగాసెంటర్ మేనేజర్ సుకన్య మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుని సంప్రదించాలని వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతా పాటించాలి అన్నారు వైద్య శిబిరములో 180 మంది వైద్య సేవలను వినియోగిచ్చుకున్నారు వైద్యులు డాక్టర్ కోట నరేష్ ఎం.డి గారూ డైరెక్టర్ ఎన్. రాము గారూ కిరణ్ సందీప్ రాధాకృష్ణ దేవి నిఖిత రావడం అభినంద నీయం అన్నారు గ్రామ కార్యదర్శి శ్రీకాంత ఉపేందర్ విల్లెజ్ లీడర్స్ చందభీ నాగలక్ష్మి వెంకన్న దేవేందర్ క ఆర్డినేటర్స్ గుగ్గిళ్ల స్వర్ణలత గుగ్గిళ్ల స్వరూప రాణి లీడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాలు



**తరంగాలు/ నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని నర్సక్కపల్లె గ్రామంలో అంబేద్కర్ కాలనీ అంగన్వాడి కేంద్రం రెండు సెంటర్ పరిధిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరునెలలు నిండిన పిల్లలకు అనుబంధ పోషకాహారాన్ని మొదలు పెట్టడం జరిగింది. తల్లిపాల ప్రాముఖ్యతను గురించి ముర్రు పాల విశిష్టతను గురించి అంగన్వాడి టీచర్ కోడేపాక సుప్రియ వివరించడం జరిగింది. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. వేరే ఇతర పానీయాలు ఇవ్వకూడదని చెప్పారు. ఈ కార్యక్రమం లో అన్నప్రసాదం జరిగిన పిల్లలకు బౌల్స్ బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయమ్మ జన్ను వనజ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, అయలు పాల్గొన్నారు.

# మానుకోట కల నెరవేరేనా యువతకు ఉపాధి దొరికేనా కేంద్రం కరుణించేనా

**-నిర్లక్ష్యంకు గురి అవుతున్న రైల్వే ప్రాజెక్టులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ప్రజల వినతులు**




**తరంగాలు -మహబూబాబాద్**
ఢిల్లీ, హైదరాబాద్, చైన్నై, భువనేశ్వర్ వంటి దేశంలోనే ప్రధాన నగరాలకు విస్తరించిన రైలు మార్గం... నేషనల్ హైవే 365 వెళ్తున్న గిరిజన పార్లమెంట్ కేంద్రం, జిల్లా ప్రధాన పట్టణం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులు తీసుకుని రావడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నారు ఢిల్లీ, చైన్నై, విశాఖపట్నం వెళ్లాలంటే అటు ఖమ్మం గాని ఇటు వరంగల్ వెళ్లే పరిస్థితి నెలకొంది మహబూబాబాద్ మీదుగా అనేక రైళ్లు వెళు_న్న ఒక్క నిమిషం హాల్టింగ్ లేఖ వేలాది జేబులకు చిల్లులు పడట్టంమే కాక గంటల కొద్దీ సమయం వృధా అవుతుంది జిల్లా కేంద్రం అయినా మహబూబాబాద్ లో పలు రైళ్ల హాల్టింగ్ కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికి పట్టించుకునే పాపాన లేరని ఆరోపణలు వెళువెత్తుతున్నాయి మహబూబాబాద్ లో ప్రతి సంవత్సరం 22 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా గాని A క్లాస్ స్టేషన్ గా రైల్వే అధికారులు గుర్తించడం లేదు A క్లాస్ స్టేషన్ గా గుర్తిస్తే అనేక సదుపాయాలతో పాటుగా అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ ఉండే అవకాశం ఉంటుంది మహబూబాబాద్ పరిసర ప్రాంతాలలో విస్తారమైన ప్రభుత్వ భూమి ఉంది అటువంటి ప్రదేశంలో పి ఓ హెచ్ కానీ మేము కార్ షెడ్ (అటు హైదరాబాద్ కానీ ఇటు రాజమండ్రిలో మాత్రమే మేము కార్ షెడ్ ఉంది ) కానీ ఏర్పాటు చేస్తే ఇక్కడి యువతకు ఉపాధి ఏర్పాటు చేయడంతో పాటు కాజీపేట నుండి మణుగూరు, సత్తుపల్లి, మఠంపల్లి, కొండపల్లి మధ్య ఉన్న పట్టణంలో రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైల్వేకు వ్యయ భారం తగ్గుతుంది యువత ఉపాధి దొరుకుతుంది అని రైల్వే వర్గాలు సైతం అభిప్రాయం పడుతున్నాయని మహబూబాబాద్ పట్టణంలో మరో ROB మంజూరు అయినా నిర్మాణం మొదలు కాలుడు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే తుతూ మంత్రం హామీలు ఇస్తారు తరువాత ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి ఇక నైనా గిరిజన ప్రాంతం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులపైన శ్రద్ధ వహించాలని కోరుతున్నారు

## గుడుంబా స్థావారాలపై పోలీస్ దాడులు



**తరంగాలు -మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ గారి ఆదేశాల మేరకు గుడుంబా స్థావారాలపై ఈరోజు తెల్లవారుజామున నుండి దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు, గంజాయి, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కలిపించిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు మరియు సిబ్బంది.ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 272 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 50 కేజీలు, 8330 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 29 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ IPS గారు ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు మరియు సిబ్బంది కలిపి 124 మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు.నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు,గంజాయి, గుట్కా,బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు.అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## సాధన మానసిక దివ్యాంగుల సంస్థను సందర్శించిన సివిల్ జడ్జ్

**-ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని సాధన మానసిక దివ్యాంగుల సంస్థను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అడిషనల్ జూనియర్స్ చందన సందర్శించడం జరిగింది,ఉన్నవారికి వసతులు మరియు ఇక్కడ ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు వారికి సేవలు చేసిన సంస్థను కొనియాడారు మరింత ఎక్కువమందికి సేవల్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్ రెడ్డి ప్యానల్ లాయంYబార్ అసోసియేషన్ కోశాధికారి,సాయిదిప్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ బాధ్యులు,కోర్టు సిబ్బంది,పోలీసులు సంస్థ బాధ్యులు మీనాక్షి,కందుల కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పురా లో ఖదీం జామియా ఇస్లామీయ అరేబియా పాఠశాలలొ శనివారం రోజున ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ,మరియు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వారి సౌజన్యంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు ముహమ్మద్ హనీఫ్ పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి ఆరోగ్యంతోనే మంచి సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చెడు అలవాట్ల వలన కళ్లకు హానికరం కలిగిస్తాయి. పిల్లలు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి అలవాట్లపై శ్రద్ధ వహించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. సెల్ ఫోన్, టీవీ కి దూరంగా ఉండాలని వారు పిల్లలకు సూచించారు. కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ సమాజానికి సేవ చేసి వారిని శాంతి పథంలోకి తీసుకురావడమే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి అధ్యక్షోపన్యాసం చేస్తూ విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది వారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నందుకు పాఠశాల యాజమాన్యం రెడ్క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్కు కృతజ్ఞతలు తెలుపుతుందని అంన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ సొసైటీ డివిజన్ కమిటీ ??చైర్మన్ సద్ది వెంకట్రెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్, క్యాంప్ ఇన్చార్జి ఎస్కే హమీద్ పాష , టౌన్ కమిటీ కన్వీనర్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఉచిత కంటి శిబిరంలొ 150 మంది విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ కార్యదర్శి మహ్మద్ కాజీమ్ అహ్మద్, గౌరవ అధ్యక్షుడు అత్తా ఉర్ రెహమాన్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ షకీల్, మహమ్మద్ ముస్తఫా ఖాద్రీ, ఇక్బాల్ అహ్మద్, సాదిక్ అలీ, కోశాధికారి రహీముద్దీన్, షుజావుద్దీన్, మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా ముఖ్యకార్యకర్తల సమావేశం స్థానిక బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తా అని చెప్పి, కౌలు రైతులకు 15000, ఇందిరమ్మ రైతు భరోసా ఏలాంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. రైతు కూలీలకు 12000 రూపాయలు ఇస్తా అని చెప్పి అనేక విధాలుగా రైతులకు హామీలు ఇచ్చి కల్లబొల్లి మాటలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలు చెయ్యాలని త్వరలో జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేషం, కర్నాటి దనంజయ్య,సియన్ రెడ్డి, కిసాన్ మోర్చ స్పోక్ పర్సన్ సురకంటి రంగ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు చంద మహెందర్ గుప్త,ముట్కురీ అశోక్ గౌడ్,ఏన్నం శివ కుమార్, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శులు వల్దాస్ రాజ్ కాళభైరవ,రాములు, మండల పార్టీ, కిసాన్ మోర్చ అధ్యక్షులు, జిల్లా పార్టీ, మండల కిసాన్ మోర్చ పదాదికారులు తదితరులు పాల్గొన్నారు.


## 250 కిలోలు గంజాయిని పట్టుకున్నా నర్సంపేట పోలీసులు




**తరంగలు/వరంగల్ /క్రైమ్:**
నర్సంపేటలో భారీగా గంజాయి పట్టుకున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రం నర్సంపేట పట్టణంలో పోలీసులు సాధారణ తనిఖీలు చేపట్టగా.. మల్లంపల్లి రోడ్డు కమలాపూరం క్రాస్ వద్ద రెండు కార్లలో సుమారు 250 కిలోల గంజాయి లభించినట్లు పోలీస్లు వెల్లడించారు

## ఎస్ పి ఆర్ స్కూల్లో మిషన్ పరివర్తన్ అవేర్నెస్ ప్రోగ్రాం

**-సీఐ నాగార్జున**






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు ఎస్ పి ఆర్ స్కూల్ నందు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందుమారకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాల గురించి మరియు సైబర్ నేరాలు, షీటీం &డయల్ -100 ల యొక్క ప్రాముఖ్యత గురించి టూటౌన్ సీఐ నాగార్జున అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

# దళిత బంధు పథకం దారిమళితే సహించేది లేదు

## -డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదని, వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండల దళిత బంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, చింతకాని మండలంలో అర్హులైన లబ్ధిదారులందరికి దళిత బంధు పథక లబ్ధి మంజూరు అయినట్లు తెలిపారు. దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో, ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించి, వాటన్నిటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తామని ఆయన అన్నారు. డెయిరీ,మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్



చేయించింది, చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? విచారించాలన్నారు. జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపెట్టాలన్నారు. దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలని, దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించుకుంటున్నారు అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడంగాని, వెరొక్కరికి ధారాదత్తం చేయడానికి వీల్లేదని అన్నారు. దళిత బంధు పథకం లబ్ధిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్ధిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడ్ లో ఎంపిక కాగా, 3462 మంది లబ్ధిదారులని గుర్తించినట్లు తెలిపారు. 1888 మంది లబ్ధిదారులకు వంద శాతం దళిత బంధు లబ్ధి చేకూర్చగా, మిగిలిన 1574 మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి, గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్ల మొత్తం పోనూ, రూ. 28 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో, రూ. 2 కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి, మంజూరు యూనిట్ల స్థితిగతులు ఆరా తీస్తారని, దళిత బంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబంధించి, లబ్ధిదారులకు రెండో దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలి, వారి ఆర్థికాభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి, నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు. సమీక్ష లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు యూనిట్లు, వాటి స్థితిగతులను వివరించారు. ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల ఎంపిపి కె. పూర్ణయ్య, జెడ్పిటిసి పి. తిరుపతి కిషోర్, గ్రామ ప్రత్యేక అధికారులు/వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్,19,500/వేల రూపాయల చేక్ ని మొగిలి పాక యాదయ్యకి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం చెరుకు శివయ్య ఈతాప రాములు ఆధ్వర్యంలో చెక్కుని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలపల్లి వీరస్వామి మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ బొక్క బుచ్చిరెడ్డి రాచమల్ల శంకరయ్య రాచమల్ల స్వామి పోలేపల్లి బాల నరసింహ జంగయ్య సత్యనారాయణ రెడ్డి సత్యనారాయణ గౌడ్ లక్ష్మీనారాయణ మోహన్ రెడ్డి శంకరయ్య మంగారెడ్డి నరసింహ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎడమ కాలువ నీరు విడుదల చేయడం హర్షనీయం

### -పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ నరేష్ నాయక్



**తరంగాలు/ పాలేరు ఆర్సి:-**
ఎడుమ కాలువ ఆయా కట్టు నీటి విడుదల చేయడం పట్ల పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ నరేష్ నాయక్ ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లా సూర్యాపేట జిల్లా ఆయా జిల్లాలలో పంటలకు సాగుకు నీరు అందించడం పట్ల నరేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, పొంగులేటి శీనన్న కి ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజు సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.మొదటి రోజు బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట,రాజపేట మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బొమ్మలరామారం మండలంలో 79 మందికి, తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజపేట మండలంలో 76 మందికి,యాదగిరిగుట్ట పట్టణం, మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.(మొత్తం332 చెక్కులు) ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు సాగు నీరు అందలేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నవాబ్ పేట రిజర్వార్ ద్వారా నియోజకవర్గనికి నీరు అందిచాలని ప్రతిపాదన చేశామన్నారు. బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గంలోని పలు తాండలు, గ్రామాల భూములు కోల్పోయారని, ఇంకా కూడా బాధితులకు నష్టపరిహారం అందలేదని, వారికి నష్టపరిహారం ఇవ్వలని ప్రభుత్వన్నీ కోరామన్నారు. గంధమల్ల చెరువు అభివృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సస్యశ్యామలం అవుతుందన్నారు. గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసిల, 2 టిఎంసిల, వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు. 1800కోట్లు రూపాయలతో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేదన్నారు.యాదాద్రి అభివృద్ధి పేరుమీద భూములు గుంజుకోవడం జరిగిందని వారికి ఇప్పటికి పారితోషికం ఇవ్వలేదన్నారు. రైతు బీమా, రైతు భరోసా,కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసి చెక్కులను ఎప్పటికి అప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. యాదాద్రిలో నుతంగా 1000గదులతో సత్రం నిర్మాణం చేయాలని సంబంధింత మంత్రిని కోరడం జరిగిందన్నారు.యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు, ఉద్యోగులను ఉపేక్షించేది లేదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు. మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/నడికూడ:**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై ఆగస్టు ఒకటవ తారీకు సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శనివారం రోజున పులిగిల్ల గ్రామంలో స్వీట్స్, అన్నదాన కార్యక్రమం పులిగిల్ల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏళ్లుగా చేస్తున్నటువంటి ఉద్యమానికి నేడు వర్గీకరణ పట్ల సానుకూల తీర్పు వెలువడడం హర్షం వ్యక్తం చేస్తూ పులిగిల్ల గ్రామ నివాసి ఇనుగాల సదానందం మాదిగ దండోర ఉద్యమం పట్ల ఉన్నటువంటి ప్రేమాభిమానాలకు ప్రతీకగా నూటయాబై మంది గ్రామస్తులకు అన్నదాన చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ విచ్చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ఇనుగాల సదానందం మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నడికూడ మండల కన్వీనర్ సంఘాల సుమన్ మాదిగ, నడికూడ మండల నాయకులు రామంచ రాజేందర్, నడికుడ గ్రామ శాఖ అధికార ప్రతినిధి అఖిల్, అనిల్, వరికోలు గ్రామ శాఖ అధ్యక్షుడు రామంచ నరేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడెపాక నరేష్ మాదిగ, గ్రామ కమిటీ నాయకులు మాదిగ రక్త బంధువులు పాల్గొన్నారు.

# లక్ష్మీ చిత్రపటానికి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నివాళి



**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ:**
హనుమకొండ భీమారం డివిఆర్ గార్డెన్స్ లో తెలంగాణ టీఎన్జీవో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ తల్లి రాయకంటి లక్ష్మి దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ,మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు పాల్గొని లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే వెంట మాజీ గ్రంథాలయాల చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కూడా చైర్మన్ సుందర్రాజ్ యాదవ్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా నాయకులు మహమ్మద్ చోటు, గడ్డం శివరాం ప్రసాద్, 55వ డివిజన్ నాయకులు డైనీ, ఆకుల కుమార్, బూర సారంగపాని నాయకులు కార్యకర్తల తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సంఘం నుండి గుగులోత్ నెహ్రూ, నాయక్,బద్రునాయక్ సస్పెండ్



**తరంగాలు/ పాలేరు ఆర్సి :-**
తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గుగులోత్ నెహ్రూ నాయక్, పాలేరు డివిజన్ బద్రునాయక్ ను ఖమ్మం జిల్లా సేవాలాల్ సేన సంఘం నుండి సస్పెండ్ చేసినట్లు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఉపాముఖ్యమంత్రి బట్టి కి వినతిపత్రం

**-ఎస్సి వారిగ్గీకరణను పునపరశీలించాలి**
**-ఖమ్మం జిల్లా మాలమహానాడు నాయకులు**



**తరంగాలు /చింతకాని /**
ఖమ్మం జిల్లా కమిటీ ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ పరిశీలించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి అందించారు. ఖమ్మం జిల్లా తెలంగాణ మాల మహానాడు సంఘానికి చెందిన గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ ముదుసు జాకోబ్ ఆధ్వర్యంలో నిన్న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని క్రితంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అదే సుప్రీంకోర్టు 2004లో ఇచ్చిన తీర్పును కాదని ఈరోజు రాష్ట్రాలకు ఎస్సీ ఎస్టీ ఏ బి సి డి ల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చింది ఇట్టి తీర్పు రెండు నాలుకుల ధోరణిగా ఉందని అధికార వర్గానికి అండగా ఇచ్చిన తీర్పులుగా ఉంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి బంగం కలిగించే విధంగా ఈ తీర్పు ఉంది. ఆది కాలములో విడి విడిగా ఉన్న ఎస్సీ కులాలను చదువుకు, నీటికీ, బడికి అంటరానితనం పేరుతో ఊరికి బయట నివసించే ఈ జాతులను సమిష్టిగా ఉండేందుకు షెడ్యూల్ క్యాస్ట్ పేరుతో ఒక దగ్గరకు తీసుకువచ్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.అలాగే ఎస్టిలైన ఆదివాసులను పై విధముగానే నివసిస్తున్న వారిని ఆర్టికల్ 342 ప్రకారం సమిష్టిగా జీవించేటట్లు ఏర్పాటు జరిగింది కాబట్టి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించే హక్కు ఒక పార్లమెంటుకు తప్ప సుప్రీం కోర్టుకు లేదని మనవి చేస్తు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఎలాంటి కులగనన జరగకుండా నేనే వర్గీకరణ చేస్తానని బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి గారు తన మాట వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం అంటూ బట్టి విక్రమార్క గారిని కలిసి ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఉపాధ్యక్షుడు కర్నే రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ గాదరి బాబు కొరివి భాస్కర్ కరాటే వేణు చిరంజీవి బిందె రమేష్ జానకి రాములు మోచర్ల చంద్రశేఖర్ నాతో పాటు జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆదివాసీ (గిరిజన) దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**తరంగాలు /ఖమ్మ ప్రతినిధి**
ఈనెల తొమ్మిదవ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుక్య ఉపేంద్ర బాయి పిలుపునిచ్చారు . శనివారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు . ఆదివాసుల హక్కుల పరిరక్షణకు గాను 1994 లో ఐక్య రాజ్య సమితి నిర్ణయం మేరకు ఆగస్టు 9వ తేదీన అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రకటించింది . ఆనాటి నుండి ప్రత్యేక అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు అమే పేర్కొన్నారు . ఈసారి నిర్వహించనున్న ఆదివాసి దినోత్సవం లో ప్రొఫెసర్లు , మేధావులు , ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నీ నిర్వహిస్తున్నామని ప్రకటించారు . ర్యాలీ కన్నా ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు .ఈ సందర్భంగా సంఘం కార్యాలయం లో సమావేశంలో తలపెట్టీనట్లు తెలిపారు . ఈ కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షురాలు షేక్.నజీమా , సలహాదారులు పూల్లూరి నాగయ్య , సమితి నాయకులు జ్యోతి , స్పందన , నాగమణి , జాన్ బీ, నాగలక్ష్మి , త్రివేణి , భవాని , పార్వతి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు దేవుళ్ళ నాగేశ్వరావు , పగిడిపల్లి నాగేశ్వరావు , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ , శ్రీనివాస్ , ఫక్రుద్దీన్ , నారాయణ , రవి , శివ , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## హనుమకొండ ఏసీపీ కార్యాలయం ను తనిఖీ చేసిన సీపీ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ శనివారం హనుమకొండ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేశారు.ఈ తనిఖీ కోసం వెళ్ళిన పోలీస్ కమిషనర్ కు ఏసీపీ దేవేందర్ రెడ్డి పుష్ప గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయము పనితీరు కు సంబంధించి వివిధ పోలీస్ రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.ముఖ్యంగా ఏసీపీ పరిధిలోని దర్యాప్తు కేసుల స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు సంబంధించిన అంశాలపై పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఏసీపీ కి పలు సూచనలు చేస్తూ ఏసీపీ స్థాయి అధికారి పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులు,సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరిగేందుకు స్టేషన్ అధికారులకు సహకారం అందించాలని. ప్రధానంగా రౌడీ షీటర్ల వ్యవహారంపై నిరంతరం నిఘా పెట్టడంతో పాటు,కొత్తగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై నూతనంగా రౌడీ షీట్లు తెరవాలని గతంలో జరిగిన చోరీ కేసులను పరిష్కరించడంతో పాటు చోరీ లను కట్టడి చేయడం ప్రత్యేక దృష్టి పెట్టాలని అలాగే శాంతి భద్రతలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూనే అప్రమత్తం గా వుండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో పాటు హనుమకొండ డివిజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అఖిల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**-వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ దిలీప్ రాజ్**





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన ఆకులపల్లి అఖిల్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ దిలీప్ రాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు తరుణ్, చెవు శివ, అచ్యుత్, కర్ర హరీష్ రెడ్డి, బస్కే ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ గౌడ్ కి ఎమ్మెల్యే పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
కాంగ్రెస్ పార్టీ ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ కి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకి గాయమైంది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి మహేందర్ గౌడ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట టీపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు ఆలీ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన తక్కలపల్లి గోపాల్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇల్లంద గ్రామానికి చెందిన తక్కలపల్లి సుధాకర్ రావు సతీమణి అంజలిదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడారిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిల్లి రాజామల్లారెడ్డి తండ్రి పెద్ద కొండా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి ఓదార్చారు.అదే గ్రామానికి చెందిన నాంపల్లి సమ్మయ్య సతీమణి భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెని పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు వలీ, కృష్ణ రెడ్డి, పోశాల వెంకన్న గౌడ్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కౌన్సిలర్ సుధీర్, మాజీ జడ్పిటిసిలు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పాలకుర్తి సారంగపాణి, సాయికుమార్ పట్టణ నాయకులు సిలువేరు శ్రీధర్, కీమా నాయక్, యువ నాయకులు చిటూరి రాజు మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్ పట్టణ మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

**-రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది**
**-జాబ్ క్యాలెండరులో కొత్త ఉద్యోగ ప్రకటనలేవి**
**-బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్లు మీ ఖాతాలో వేసుకుంటారా**
**-మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు**



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:**
అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేస్తామని, అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచాక విడుదల చేసిన జాబ్ క్యాలెండరులో కొత్తగా ఒక్క ఉద్యోగ ప్రకటన ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు శనివారం ఓ పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారంలోకి రావడానికి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని భూటకపు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.అసెంబ్లీ లో మొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులను ఏమార్చిందన్నారు. దీనిలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా కనీసం ఒక్క ఉద్యోగ ప్రకటన చేయకపోవడం విచారకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన 34వేల జాబ్ నోటిఫికేషన్ లను జాబ్ క్యాలెండరులో ప్రవేశపెట్టడాన్ని నిరుద్యోగ యువత తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నదన్నారు. వచ్చిన నోటిఫికేషన్లకు అదనంగా పోస్ట్ ల సంఖ్య పెంచాలని, ప్రకటించిన పరీక్షలకు కాల సమయం పెంచాలని గత 6 మాసాలుగా నిరుద్యోగులు ఉద్రుతమైన ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం నిర్బంధంగా, భౌతికంగా పోలీసులతో ఉద్యమాన్ని అణచడం కాంగ్రెస్ ప్రభుత్వ దాష్టికానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీ బడ్జెట్ సెషన్ గడువు పెంచి జాబ్ క్యాలెండరు సవరించి భారీగా ఉద్యోగ ప్రకటనలు జారీ చెయ్యాలని, ప్రకటించిన వాటికి అదనపు పోస్టులు పెంచాలని, నిరుద్యోగులు పరీక్షలకు కోరిన గడువు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చకుండా, వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తే నిరుద్యోగులు ఉవ్వెత్తున ఉద్యమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని హెచ్చరించారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి మండలంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని సంప్రదాయం ప్రకారం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అర్చకులతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు.స్వామి వారి చిత్రపటం లడ్డు ప్రసాదం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అందజేశారు.ఆ తర్వాత ఆంజనేయ స్వామి వారిని, జలనారాయన స్వామివారిని, కళ్యాణ మండపాన్ని, సందర్శించారు. తిరుపతి తరహాలో భువనగిరి స్వర్ణగిరి ఆలయంలో ఆధ్యాత్మికం ఉట్టిపడేలా ఉందన్నారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

**-పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి**
**-(నల్గొండ, ఖమ్మం, వరంగల్) పట్టభద్రులు తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ**
**-మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కేజీబీవీ పాలకుర్తి విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ పంపిణీ కార్యక్రమము & ప్రభుత్వ ( ఎస్ ఎస్ సి , ఇంటర్ )మెరిట్ విద్యార్థులకు సన్మానము**



**తరంగాలు/తొర్రూర్** విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని కేజీబీవీలో మహాత్మా గాంధీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, యశస్వినిరెడ్డి ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జీవితంలో పైకి రావాలన్న సమాజ సేవ చేయాలన్న చదివే ముఖ్యమని ఆ చదువు కోసం పేదరికం అడ్డు కాకూడదని సమాజంలో గంట రవీందర్ రెడ్డి లాంటి వాళ్లు ఇంకా ఎంతోమంది తోడ్పాటు అందించాలని కోరుకున్నారు. కస్తూర్బా జ్యోతిబాపూలే గురించి వివరిస్తూ మహిళలు చదువులో ముందుండాలని ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు గంట రవీందర్ రెడ్డి ఈ కస్తూర్బా పాఠశాలకు ప్రోత్సాహకాలు స్టడీ టేబుల్స్ అందించడం అభినందనీయం ఇలాంటివారు ఇంకా తయారు కావాలని కోరుకున్నారు. కస్తూర్బా హాస్టల్ లోని డైనింగ్ హాల్, కిచెన్ రూమ్, క్లాస్ రూమ్ లో సందర్శించి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో చదువుతున్న పిల్లల సమస్యలను మరియు ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోత్సాహక బహుకరణ కర్త గంట రవీందర్ రెడ్డి, డీఈవో, ఎంఈఓ, కేజీబీవీ ఉపాధ్యాయులు విద్యార్థులువారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

**-బిబోలగాని జయరాములు కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన అమరులు బొమ్మగాని ధర్మ బిక్షం బైరు మల్లయ్య తొట్ల మల్సూర్ సూదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కార్మికుల సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు.శనివారం వలిగొండ పట్టణంలోని శివశక్తి ఫంక్షన్ హాల్ కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరుల యాది సభ పలుసం స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఉన్నాయని కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు కూడా సంపూర్ణ ప్రయత్నాలు చేస్తలేవు అని వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారికి హామీల వరకే పరిమితం అవుతున్నారని అభివృద్ధి కోసం సంక్షేమం కోసం అధిక నిధులుకేటాయించకపోవడం వృత్తి రక్షణకు ఆధునీకరణ చేయకపోవడంతో కల్లుగీత వృత్తిలో గీతా కార్మికులు క్రమంగా తగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కళ్ళు గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేసి కళ్ళు గీత కార్మిక సంఘం నాయకులు కొన్ని హక్కులను సాధించారని వాటిని కాపాడుకుంటూ కల్లుగీత వృత్తి రక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయడం కోసం ఆధునికరించడం కోసం భవిష్యత్తులో గీతా కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు అందుకు వృత్తి రక్షణ కోసం పనిచేసే అమరులైన అమరుల స్ఫూర్తితో సంఘం ముందుకు వెళుతుందని తెలిపారు,కేజీ కేస్ జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా నందనం వద్ద ఉన్న నీర కేంద్రానికి నిధులు కేటాయించి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తున్న కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం మండల నాయకులు కొండూరు సత్తయ్య కొండూరు అంజయ్య పలుసం లింగం బంధారపు ధనంజయ గాజుల వెంకటేశం గంధ మల్ల గోపాల్ పలుసం చంద్రమౌళి శంకరయ్య లోడే మల్లేశం మద్దెల మారయ్య మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వేలేరు ఎస్. ఐ

**తరంగంలు/హన్మకొండ క్రైమ్ :** వేలేరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐగా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సురేష్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్క అందజేశారు.



## పాలేరు జలాశయం నుండి 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పాలేరు రిజర్వాయర్ నుండి పాలేరు పాత కాల్వకు వద్ద 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం భక్త రామదాసు లిఫ్ట్ ఇర్రిగేషన్ నుండి కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు ఎర్రగడ్డ తాండ వద్ద 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం తిరుమలాయపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 101 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 28 లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తిరుమలాయపాలెం యువతకు ఉపాధి కలిగేలా మండలానికి ఐటిఐ మంజూరు చేసినట్లు త్వరలో ఐటిఐ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మెయిన్ రోడ్డుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రతి మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి అన్నారు. అనంతరం ఇస్లావత్ తాండ వద్ద విడుదల అయి చేరుకున్న నీటిని మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానగర అభివృద్ధికి మరో పోరాటం

**-హన్మకొండ,వరంగల్ జిల్లాలను ఏకం చేయాలి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** వరంగల్ మహానగర పునఃనిర్మాణం, పరిపాలన సౌలభ్యం – అభివృద్ధిపై ముప్పిడి సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన చర్చా గోష్ఠి సదస్సులో ప్రసంగించిన నగర ప్రముఖులు కూరపాటి వెంకటనారాయణ,టి రాజేశ్వర్ రావు,సహోదర్ రెడ్డి,ముప్పిడి సంపత్ రెడ్డి,పుల్లూరు సుధాకర్ పరిపాలన సౌలభ్యం పేరుతో గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం చారిత్రక వరంగల్ జిల్లాను ఇష్టా రాజ్యంగా ఆరు ముక్కలు గా ఆరు జిల్లాలను చేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసి అభివృద్ధిలో వెనుకబడేశారని వరంగల్,హన్మకొండ జిల్లాల ప్రముఖులు విమర్శించారు.శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో వరంగల్ మహానగర పునఃనిర్మాణం, పరిపాలన సౌలభ్యం – అభివృద్ధిపై ముప్పిడి సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన చర్చా గోష్ఠిలో నగర ప్రముఖులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,మాజీ మేయర్ టి రాజేశ్వర్ రావు,సీనియర్ న్యాయవాది, తెలంగాణ ఉద్యమకారులు ముద్దసాని సహోదర రెడ్డి,గుడిమల్ల రవికుమార్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అద్యక్షులు పుల్లూరు సుధాకర్, సోమ రామమూర్తి, సాయిని నరేందర్,చిల్ల రాజేంద్ర ప్రసాద్,కర్ర యాదవ రెడ్డి,కొండ్ర నర్సింగరావు లు పాల్గొని మాట్లాడారు.గత కెసిఆర్ పాలనలో పరిపాలన సౌలభ్యం పేరుతో చారిత్రక నగరాన్ని ఆరు ముక్కలుగా విచ్ఛిన్నం చేసి అస్తవ్యస్తంగా జిల్లాలు ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ఉద్యమ నాయకత్వాన్ని, రాజకీయ చైతన్యాన్ని దెబ్బదీసారని వారు అన్నారు. గత పాలకులు చేసిన ద్రోహాన్ని ప్రస్తుత పాలకులు సమీక్షించి వరంగల్ హన్మకొండ జిల్లాలను ఏకం చేసి అభివృద్ధి చేయాలని అన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కేంద్రమైన వరంగల్,ఉత్తర తెలంగాణకు విద్యా కేంద్రమైన హన్మకొండ,దక్షిణ భారత దేశానికి రైల్వే కేంద్రమైన త్రినగరమైన వరంగల్ మహా నగరాన్ని ఏకం చేయడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు.నగరమంటే పారిశ్రామిక ప్రాతినిధ్యం కలిగి ఉండాలని, పాలనా సౌలభ్యం అంటే ప్రజలకు జీవన అవసరాలను మెరుగుపరచేదిగా ఉండాలని అందుకు భిన్నంగా రాజకీయ, వ్యాపార వర్గాల మేలు కోసం జిల్లాలను ఏర్పాటు చేసి మహా నగరాన్ని విభజించారని, దక్షిణ భారత దేశాన్ని ఏలిన వరంగల్ కేంద్రాన్ని చారిత్రిక ఆనవాళ్లు లేకుండా చేయడమే కాకుండా అభివృద్ధిలో హన్మకొండ 30 స్థానంలో ఉందని, పాత జిల్లాల కేంద్రాలు అభివృద్ధి కేంద్రాలుగా ఉండేవని, కొత్త జిల్లాలతో ఆ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. మహా నగరాలకు రావల్సిన జాతీయ స్థాయి నిధులు, సంస్థలు రాకోవడం వల్ల వరంగల్ మహానగర అభివృద్ధి వెనుకబడిపోతుందని అన్నారు. తెలంగాణలో ప్రజలు ఒక్క హైదరాబాద్ మహా నగరానికే తరలిపోయి బతుకుతున్నారని, ఉత్తర తెలంగాణ కేంద్రమైన వరంగల్ మహా నగరాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రం లోని సగభాగం ప్రజలకు ఉపాధి కేంద్రంగా మారుతుందని అన్నారు.పోరాటాలకు కేంద్రమైన వరంగల్ వరంగల్ మహానగరాన్ని కాపాడుకోవడానికి మరో పోరాటం చేయాల్సిన అవసరముందని, అందుకోసం రెండు జిల్లాల్లోని వివిధ రంగాలకు చెందిన వారిని ఏకం చేసి ప్రస్తుత ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా రెండు జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలిసి వివరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్,డాక్టర్ అశోక్ రెడ్డి, న్యాయవాదులు చిల్ల రాజేంద్ర ప్రసాద్,కూనూరు రంజిత్ గౌడ్, రాచకొండ ప్రవీణ్ కుమార్,రాజ్ మహ్మద్,ఇతం నగేష్,నలిగింటి చంద్రమౌళి,ధారం జనార్ధన్,డాక్టర్ గిరిజారాణి,సింగారపు అరుణ, అడ్లూరి పద్మ,కొండ్ర నర్సింగరావు, పల్లపు సమ్మయ్య, మండల పరుషరాములు,మంద వీరాస్వామి,సంగాని మల్లేశ్వర్, సారంపెల్లి వాసుదేవ రెడ్డి,సోమిడి శ్రీనివాస్,బొట్ల చక్రపాణి,కొంగ వీరాస్వామి,నున్న అప్పారావు, బాబురావు,తాడిశెట్టి క్రాంతి కుమార్,కేడల ప్రసాద్, సూర్యనారాయణ,బుచ్చిరెడ్డి,ఓదెల రాజయ్య,

## రోడ్డు ప్రమాదంలో రమేష్ నాయక్ మృతి



**ఆమనగల్లు తరంగాలు** హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారి పై ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పెంట తాండ సమీపంలో సాయంత్రం కారు-ఆటో కు జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలోని పులుగోనిపల్లి తాండకు చెందిన బానవత్. రమేష్ నాయక్ ( 40 ) మృతి చెందారు, మృతుడికి భార్య సీత ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా ప్రమాదానికి కారణమైన వ్యక్తిని ఆమనగల్లులో అదుపులోకి తీసుకున్నారు.

# ఎల్ ఆర్ ఎస్ పై ఉపముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్







**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
రాష్ట్రంలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ మార్చి 2025 నాటికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐ.డి.ఓ.సి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగ వద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా, చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదే శగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దరఖాస్తులు త్వరగా పరీక్షించడానికి బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని హై స్కూల్ లో సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ మండల కేంద్రంలోని బాలసముద్రం పాఠశాల సర్వే లో బాగంగా అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని హన్మకొండ మండల కేంద్రంలో ఉన్న బాలసముద్రం హై స్కూల్ లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో తరగతి గదులలో వర్షపు నీరు కురవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, బిల్డింగ్ వాటర్ ప్రూఫ్ చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి. అన్ని వసతులతో వస్తువులతో ఫర్నిచర్ ప్రొజెక్టర్ సౌండ్స్ ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ సదుపాయం కల్పించాలని, ఈ పాఠశాల సమస్యలతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ (ఎంఈఓ) మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ జిల్లా సమితి సభలు కుశాల్, శివ పాల్గొన్నారు.

## ఎల్లికట్టే భాస్కర్ భౌతిక దేహానికి ఎమ్మెల్యే నివాళి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కోనాపురానికి చెందిన ఎలికట్టే భాస్కర్ శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పోస్టుమార్టం నందు భాస్కర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు .ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు వలీ, పోశాల వెంకన్న గౌడ్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కౌన్సిలర్ సుధీర్, మాజీ జడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి, పట్టణ నాయకులు సిలువేరు శ్రీధర్, కీమా నాయక్, యువ నాయకులు చిటూరి రాజు పట్టణ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/దేవరుప్పుల:**
కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని నిర్మాల, సీతారాంపురం, కామారెడ్డి గూడెంగ్రామాలలో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, కాటమయ్య గుడికి ప్రహరీ గోడ పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేస్తానని, అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని అన్నారు. అనంతరం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వారికి అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ అకాడమీలో కరెంట్ షాక్ తో మహిళ మృతి






**-కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్డు బ్యాంక్ కాలనీలో ఉన్న డాక్టర్స్ మెడికల్ అకాడమీ కోచింగ్ సెంటర్లో విద్యుత్ షాక్ కు గురై 26 ఏళ్ల మహిళ మృతి చెందింది. ఖమ్మం టూ టౌన్ సిఐ బి. బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం...సూర్యపేట జిల్లా మఠంపల్లి మండలం అంజలిపురం గ్రామం కు చెందిన గోటం నాగలక్ష్మి(26) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు చెందినట్లు తెలిపారు. భర్త నాగయ్య తో కలిసి గత 5 సంవత్సరాలుగా డాక్టర్ అకాడమీలో వంట పనిచేస్తూ క్యాంపస్ లో ఉండేవారని, ఈ క్రమంలో రూమ్స్ కి సంబంధించిన తాళపు చెవులను గ్రౌండ్ ఫ్లోర్ లో నుంచి పై ఫ్లోర్ లో ఉన్న మరో మహిళకు తాళపు చెవుల గుత్తిని పైకి విసరగా పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో నాగలక్ష్మి దానిని తీసే ప్రయత్నం చేయగా కరెంట్ షాక్ కు గురైందని, ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినా ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. తన భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నిర్వాకులు అకాడమీతోపాటు జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ అమాయకుల జీవితాలతో ఆటలాడు కుంటున్నారని, గతంలో అనేకమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు కరెంటు వైర్ల అంశంపై అకాడమీ నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా పట్టించుకోలేదని, భవిష్యత్తులో ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు అమలు చేయాల్సిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కనీసం విద్యార్థుల శ్రేయస్ కోసం విచారణ కూడా చేయకపోవడంపలు అనుమానాలకు తావిస్తున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులకు ఏమైనా ప్రమాదాలు జరుగుతాయేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వ్యవసాయ రంగ నూతన చైర్మన్ లతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం!



**తరంగాలు/హైదారాబాద్:**

నూతనంగా బాధ్యత లు స్వీకరించిన వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ చైర్మన్ లతో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు.సచివాలయంలోని వ్యవసాయ శాఖ సెక్రటరీ ఛాంబర్ లో సంబంధిత కార్పొరేషన్ చైర్మెన్ లు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి, ఫిషరి డెవలప్మెంట్ చైర్మన్ అవినాష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, టి.జి. కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మోహన్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వ్యవసాయ అనుభవం.. రైతు బిడ్డలను తమ శాఖ అనుబంధ కార్పొరేషన్ చైర్మన్లుగా రావడం సంతోషమన్నారు. రైతు ను రాజు చేసే ప్రభుత్వ కృషి లో నూతన చైర్మన్ ల అనుభవం ఉపయోగ పడుతుందన్నారు.నూతన చైర్మన్ లకు మంత్రి తుమ్మలశుభాకాంక్షలు తెలిపారు.మీ కార్పొరేషన్ ల పరిధిలోని సంబంధిత ఎమ్. డి లు,అధికారులు సమన్వయం తో పని చేసి మెరుగైన ఫలితాలు,లాభాలతో రైతు కు న్యాయం జరిగేలా ..ప్రభుత్వం కు మంచి పేరు వచ్చేలా చూడాలని ఆకాంక్షించారు.అన్ని రకాల పంటలకు తెలంగాణా నేల అనుకూలంగా ఉంటుంది. బహుశా దేశంలో ఏ రాష్ట్రానికి ఈ ప్రత్యేకత లేదు. సీజన్ల వారిగా ముందుగానే శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, అందుకు తగ్గట్టుగా రైతులను వ్యవసాయానికి మేలు చేసి రైతన్నకు భరోసా ఇచ్చేలా పని చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. చైర్మన్ లు ,అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి ఉత్పత్తి పెంచి వ్యవసాయశాఖకు మంచి పేరు తేవాలి. వ్యవస్థలో, శాఖాపరంగా ఉన్న లోపాలను సవరించుకొని రైతులకు సంక్షేమానికి అధికారగణం పాటుపడాలి అన్ని తెలిపారు.ఈ సమావేశంలో సెక్రటరీ రఘునందన్ రావు,ఎమ్. డి. లు హెచ్ఓడీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 64 లక్షల గంజాయి పట్టివేత





**-గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లు అరెస్టు..**
**-256 కిలోల గంజాయి తో పాటు రెండు కార్లు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్,నర్సంపేట పోలీసులు**

**తరంగాలు /హన్మకొండ క్రైమ్**

భారీ స్థాయిలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసారు.వీరి నుండి సుమారు 64 లక్షల విలువ గల 256 కిలోల గంజాయితో పాటు, రెండు కార్లు,మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.బానోతూ బాబు కుమారస్వామి(30), తండా, భూపాల్‌పల్లి జిల్లా. 2. నస్కరి కుమారస్వామి (30), నెరేడువల్లి, భూపాల్‌పల్లి జిల్లా ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు 1) జలెందర్ నివాసం మహబూబాబాద్ 2) అంగోతు రాజేందర్ నివాసం భూపాల్‌పల్లి జిల్లా, 3) ముకుంద్ నివాసం డొంకరాయి తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం పరారీలో వున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు బానోతూ బాబు కుమారస్వామి నస్కరి కుమారస్వామిలు కారుడ్రైవర్ గా జీవనం కోనసాగిస్తుండగా మిగితా నిందితులతో పరిచయం అయింది ఈ పరిచయం కాస్త స్నేహంగా మారింది.వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని డొంకరాయి మండలం పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు.ఇదే తరహాలో డొంకరాయి మండలం లోని ముకుంద్ తో పరిచయం ఏర్పడి మిగితా నిందితులతో కల్సి డొంకరాయి గ్రామంలో 256 కిలోల గంజాయిని కోనుగోలు చేసి దానిని రెండుకిలోల చొప్పున 128 ప్యాకెట్ల లో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి, డొంకరాయి నుండి భద్రాచలం, మహబూబాబాద్ మీదుగా నర్సంపేట కి నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లుగా పోలీసులకు అందిన పక్కా సమచారం తో, శనివారం ఉదయం టాస్క్ ఫోర్స్,నర్సంపేట పోలీసులు, తమ పరిధిలో కమలాపురం క్రాస్ రోడ్డు,నర్సంపేట దగ్గర వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిందితులు కారులో తప్పించుకుని పారిపోయే క్రమంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమయి నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకేట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో బానోతూ బాబు కుమారస్వామి, జలెందర్ గతంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ కేసులు నమోదుకాబడ్డాయి. ఈ ముఠా సభ్యులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఏసీపీ కిరణ్ కుమార్ నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్లు సార్ల రాజు, రమణమూర్తి,ఎస్.ఐలు శరత్‌కుమార్,భాను ప్రకాష్, రఘుపతి,ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుళ్ళు అశోక్,కానిస్టేబుళ్ళు సురేష్, మహబూబ్ పాషా,నేరెళ్ళ సాంబరాజు,రాజేష్,శ్రీనివాస్, సురేందర్,శ్రవణ్ కుమార్, నాగరాజులను నర్సంపేట పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమాన్ని కార్పొరేటర్ల సమన్వయంతో ప్రజల భాగస్వాములు చేస్తూ విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణపై బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ శనివారం అన్ని విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి సమర్ధ నిర్వహణకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్ధేశనంలో రాష్ట్రంలో పారిశుధ్యం, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ పటిష్ట నిర్వహణకు అన్ని విభాగాల అధికారులతో బల్దియాలోని 66 డివిజన్లకు బృందాలను బల్దియా కమిషనర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ బృందాలు క్షేత్రస్థాయిలో రూపొందించిన షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని మేయర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో రోజు ఒక్కో వినూత్న కార్యక్రమాన్ని నిర్దేశించిన నేపథ్యంలో ఆయా రోజుల్లో సంబంధిత కార్యక్రమాలను నిర్వహించి, ప్రతిరోజు నివేదించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు, ఆర్ పి లను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను చేస్తూ, డెంగ్యూ, మలేరియా, తడిపొడి చెత్త సేకరణ, శిథిలా భవనాల తొలగింపు పై ముద్రించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేస్తూ పరిశుభ్రత పై నగర ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు..మొదటి రోజు ఆగస్టు 5న ప్రారంభ కార్యక్రమం స్థానిక డివిజన్ కార్పొరేటర్ సహకారం తో యూత్ వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ర్యాలీ లు నిర్వహించాలని ఇండ్లలో తడి చెత్తను వేరు చేయడం,పారిశుద్ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, వీధులు బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, శ్రమదానం ద్వారాపొదలు(బుషెష్) తొలగించడం స్లం ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఆవాసాలు గుర్తించాలని అన్నారు.ఆగస్టు 6న నీటి సరఫరా లీకేజీ లను గుర్తించడం, చివరి గృహానికి నీటి సరఫరా జరిగేలా, డ్రైనేజి నీరు కలుషితం కాకుండా చూడటం, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచడం, ప్రారంభ పాయింట్ మధ్య పాయింట్లు ముగింపు పాయింట్ల వద్ద నీటి సరఫరా,స్లం ప్రాంతాలలో తాగునీటి పరిస్థితి పరిశీలన, ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలు భవనాలను గుర్తించడం,తాగునీటి వనరులను (ఈ ఎల్ ఎస్ ఆర్, జి ఎల్ ఎస్ ఆర్) శుభ్రం క్లోరినేషన్,నీటి సరఫరాలో క్లోరినేషన్ స్థాయిలు (పి పి ఎం స్థాయిలు) పరీక్షించాలని అన్నారు. ఆగస్టు 7న రోడ్ల పై గుంతలను, లోతట్టు ప్రాంతాలను గుర్తించడం శిధిల భవనాలు, పాడుబడ్డ నివసించని ఇళ్లను గుర్తించి స్టిక్కర్ అంటించి యజమానులకు రెడ్ నోటీసులు జారీ,శిథిలా భవనాలను తొలగించే క్రమం లో అట్టి వ్యర్థాలను గుంతల్లో వేసి పూడ్చేవిధం గా చూడడం.ఆగస్టు 8న డివిజన్లలో కుక్కల సర్వే నిర్వహణ, కుక్కకాటు నుండి జాగ్రత్తలపై అవగాహన, కరపత్రాల పంపిణీ, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో జ్వర సర్వే నిర్వహణ, దోమల నిర్మూలన కోసం ఆంటీ లార్వల్ కార్యక్రమాలతో పాటు నిలువ నీటి లో ఆయిల్ బాల్స్ ను, గంబుసియా చేపలను వదలడం, ఫాగింగ్ నిర్వహణ, నీటి నిలువ ఉండే ప్రైవేట్ ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఆగస్టు 9 కార్యక్రమ చివరి రోజున వన మహోత్సవంలో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించాలని, స్క్రాప్ దుకాణాలు, టైర్ పంక్చర్ షాపులలో నిల్వ ఉన్న నీరు తొలగింపు, రోడ్ల పక్కన కుళ్ళిపోయిన చెట్లు, కొమ్మలను తొలగించాలని, ప్రభుత్వ సంస్థలు /ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం జరుగుతుందని మేయర్ అన్నారు.వన మహోత్సవంలో భాగంగానే ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయాలని, సెంట్రల్ మిడియన్, అవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, కుంటల,చెరువుల హద్దులు ఆక్రమణకు గురికాకుండా టేక్, వెదురు,గిరికతాళ్ళు మొక్కలను నాటాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య సీఎంహెచ్వో డా. రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, టిపిఆరో రాజేష్, పన్ను ల అధికారి శ్రీనివాస్, మెప్మా టీఎంసీ రమేష్ ,సంబంధిత విభాగాల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ లేనివి తల్లిపాలు

**-కార్పొరేటర్ పల్లం పద్మ రవి**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

తల్లిపాలు కల్తీ లేనివని,పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని కార్పొరేటర్ పల్లం పద్మ రవి అన్నారు.శనివారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు 32 డివిజన్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన ఎస్ ఆర్ ఆర్ తోట2 అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పల్లం పద్మ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిడ్డకు మొదటి టీకా ముర్రుపాలు,అమ్మ పాలు అమృతం లాంటివి కాబట్టి తల్లులు అందరూ బిడ్డలకు తప్పకుండా తల్లి పాలు పుట్టిన వెంటనే ఇవ్వాలన్నారు. పాలలో 80 నుంచి 90 శాతం నీరు ఉంటుంది కాబట్టి పిల్లలకు ఎలాంటి ద్రవపదార్థము ఇవ్వకుండా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు.ఒకే వైపు బిడ్డకు కనీసం 15 నిమిషాలు చొప్పున పాలు పట్టించాలి. మొదటిసారి వచ్చే పాలలో గ్లూకోస్ నీరు మాత్రమే ఉంటుంది.రెండోసారి వచ్చే పాలలో ఫ్యాట్, మినరల్స్ ఉంటాయని, చివరిగా ఐదు నిమిషాలు వచ్చే పాలలో ప్రోటీన్స్, విటమిన్స్ ఉంటాయన్నారు.కావున బిడ్డకు మొత్తం పోషక విలువల అందాలంటే ఒక్కొక్క వైపు 15 నిమిషాల చొప్పున తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలని తెలిపారు.ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించటం జరిగిందిఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత, ఆశా, అంగన్వాడి ఆయా శిరీష ఎల్ఎంసి కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## నేడు అమావాస్య అన్నదాన కార్యక్రమం

**ఎల్బీనగర్ తరంగాలు**

ఎల్బీనగర్ అమావాస్య సందర్భంగా వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద రేపు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చింతల రజినీకాంత్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**